

జక్కా పార్వతమ్మ పార్థీవదేహానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి మధు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ఇతర జిల్లా నేతలు

జక్కా పార్వతమ్మ (ఫైల్)

జక్కా పార్వతమ్మ కన్నుమూత

సిపిఎం జిల్లా కమిటీ నివాళి

వార్త మెయిన్‌లో

సిఆర్‌పిలకు వేతనాలు పెంచాల్సిందే..!

పిడిఎఫ్ పట్టభద్రులు ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి - అనంతసాగరంలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్ఎస్ఎ కార్యాలయం పరిధిలో మండలాల్లో పనిచేసే సిఆర్‌పి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అకౌంటెంట్, ఎం ఐ ఎస్‌లు ,మెసెంజర్లు, ,ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటిలకు ప్రభుత్వం వెంటనే వేతనాలను పెంచాలని పిడిఎఫ్ పట్టభద్రులు ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అనంతసాగరం మండలంలో పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న పట్టభద్రుల అభ్యర్థి మీగడ వేంకటేశ్వర్లు రెడ్డి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, పట్టభద్రులను కలిసి ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్ట భద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీలో ఉన్న పొక్కిరెడ్డి బాబు రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె జి బివి ఉపాధాయులు, సిఆర్‌పిలు అందరూ ఎస్ఎస్ఎ పరిధిలోనే పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులని పేర్కొన్నారు. కానీ కొందరికి జీతాలు పెంచి మండల పరిధిలో పనిచేసే ఈ వర్గం ఉద్యోగులకు జీతాలు పెంచక పోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం 23శాతం జీతాలు వీరికి పెంచాలన్నారు. మెసెంజర్లు అతితక్కువ వేతనాలు తీసుకుంటున్నారన్నారు. వారికి కనీస వేతనం చెల్లించాలన్నారు. స్పెషల్ బి ఈ డి అర్హతతో ఉద్యోగాలు పొందిన ఐఇ ఆర్ పి లకు జీతాలు పెంచాలన్నారు. రాష్ట్రంలో భారీగా ఖాళీ పోస్టులున్నాయని, వాటిని భర్తీ చేసేందుకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను ఆదరించాలని సూచించాచరు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.వి. శేషులు, యుటిఎఫ్ అనంతసాగరం మండల ప్రెసిడెంట్ వద్దిబోయిన వేంకటేశ్వర్లు రెడ్డి, యుటిఎఫ్ మండల కార్యదర్శి ఎస్‌కె సాదిక్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్‌కె . ఖాజా మొహిద్దిన్, పాపిశెట్టి నరసింహులు యుటిఎఫ్ నాయకులు,కార్యకర్తలు,సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా,రైతు సంఘం నాయకులు ఉప్పలపాడు మస్తాన్, పెంచల నాయుడు పాల్గొన్నారు.

అనంతసాగరంలో ప్రచారం నిర్వహిస్తున్న మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులోని పాత రైల్వే రోడ్డు, కష్ణనగర్ ప్రాంతాల్లో యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో మార్చి 13న జరుగుతున్న ఉపాధ్యా యుల, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు పిడిఎఫ్ తరపున ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ బుధవారం ప్రచారం నిర్వహించారు. పిడిఎఫ్ తరపున పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి బాబు రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి అభ్యర్థించారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, యూటీఎఫ్ ఉలవపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు టి.నాగేంద్ర రావు, జాలయ్య, జిల్లా కార్య దర్శి ఏ. గోపాల్ రెడ్డి ,మండల నాయకులు మురళి, రఫీ, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉలవపాడులో ప్రచారం చేస్తున్న నాయకులు

మనుస్మృతి ప్రతులను దగ్ధం చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

మనుస్మృతి ప్రతులు దగ్ధం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రాచీన భారత రాజ్యాంగం మనుస్మృతి గ్రంధం ఆవిష్కరణ మన దేశ అత్యున్నత రాజ్యాంగాన్ని అవమానించడమే అని కెవిపిఎస్ జిల్లా కమిటీ విమర్శించింది. హైదరాబాదులో ప్రాచీన భారత రాజ్యాంగం మను స్మృతి, శిక్షాస్మృతి అనే గ్రంధాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ కెవిపిఎస్, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వి ఆర్ సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ మనుస్మృతి గ్రంధాన్ని ఆవిష్కరిం చడమంటే దేశంలోని దళితుల, బహుజనుల, మహిళల హక్కులను కాలరాయడమేనన్నారు. దేశంలోని భిన్న మతాలు, భిన్న సంస్కృతులకు నిలయమైన లౌకిక రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలలో అత్యున్నత రాజ్యాంగంగా కొనియాడుతుందన్నారు. అటువంటి తరుణంలో మను ధర్మ శాస్త్రాన్ని నేడు తీసుకురావడం అంటే ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు దేశాన్ని ఎటువైపు తీసుకెళ్లాలని చూస్తున్నారో మనం అర్థం చేసుకోవాలన్నారు. ఆ రోజుల్లో నేనుంటే అంబేద్కర్ ను చంపి మరో గాడ్సేగా ఉండేవాడనని ప్రకటించుకున్న దేశద్రోహి హమారా ప్రసాద్ ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి ఐక్యవేదిక నాయకులు కలివెల ఎలీషా కుమార్, బత్తల నాగేశ్వరరావు, రిటైర్డ్ ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్లు శేషయ్య ,శంకరయ్య, డక్కా రమణయ్య, యునైటెడ్ హ్యూమన్ రైట్స్ నాయకులు పల్లం వెంకయ్య , ఏపీ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వై సుధాకర య్య , కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి సుధీర్, పచ్చ కిరణ్, డివిఎంసి సభ్యులు శేషం సుదర్శన తదితరులు పాల్గొన్నారు.

దర్గా ఆస్తులను పరిరక్షించాలి : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎఎస్‌పేట దర్గా పీఠాధిపతిపై వస్తున్న ఆరోపణలపై జిల్లా అధికారులు స్పందించి వెంటనే తగు విచారణ చేపట్టాలని, దర్గా ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆవాజ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిణి లక్ష్మి నారాయణమ్మను కలిసి ఈ మేరకు ఆవాజ్ జిల్లా కమిటీ వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఎఎస్‌పేట దర్గా పీఠాధిపతి హాఫీస్‌పాషా పై ఆరోపణలు అధికంగా వస్తున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్షణమే హాఫీజ్ పాషాను పదవుల నుంచి తొలగించాలని, పూర్తి స్థాయిలో ఆడిట్ చేసి ఆస్తులను కాపాడాలన్నారు. హాఫీజ్‌పాషాపై ఉన్న కేసులపై ప్రత్యేక అధికారితో విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ మీరా, ఎండి సర్దార్, షేక్ ఛాన్‌బాషా, షేక్ రియాజ్, షేక్ అక్బర్, షేక్ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

ప్రజ్ఞా వికాసం పరీక్షకు విశేష స్పందన

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్ఎఫ్ఐ ,యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి కె ఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో జరిగిన ప్రజ్ఞా వికాసం పదో తరగతి మోడల్ పరీక్షకు విద్యార్థుల నుండి విశేష స్పందన కనిపించింది. ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ఎం. శ్రీ హర్ష , పి. శ్రీని వాసులు మాట్లా డుతూ ఈ పరీక్ష జిల్లా వ్యాప్తంగా 14 మండల కేంద్రాలలో 3,400 మంది హాజరైనట్టు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలకు చేరు కోవడానికి ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రజ్ఞా వికాస్ పేరుతో వంద మార్కులు బిట్స్ రూపంలో అన్ని సబ్జెక్టులు కలిపి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఒక్క మార్కు ప్రశ్న పత్రం జంబ్లింగ్ పద్ధతిలో ఓఎంఆర్ షీట్ పంపిణీ చేశామన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రజ్ఞా వికాస్ పరీక్షలో పాల్గొన్న వాళ్ళ ఫైనల్ ఎగ్జామ్ చాలావరకు దోహదపడుతుందని, ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ప్రజ్ఞా వికాస్ జిల్లా కమిటీలు ఆశాభావం వ్యక్తం చేశాయి.ప్రతిభను కనపరిచిన వారికి జిల్లాస్థాయి 10 బహుమ తులను షీల్డ్ , సర్టిఫికెట్ రూపంలో విద్యార్థుల దరికి అందజేయనున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నగరం రూరల్ ప్రాంతాలలో 50 మంది పాల్గొన్నారు. నగర అధ్యక్ష కార్య దర్శులు నరేంద్ర, అనిల్, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుకుమార్ సంతోష్ కమిటీ సభ్యులు సిసింద్రీ,వినీత్, బాబి, అజయ్, శివ ,వంశి జీవన్ ,హేమంత్ ,శివమణి, అశోక్ పాల్గొన్నారు.



గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రతి గడపలోనూ ఎనలేని ప్రజా ధరణ లభిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలో వరకువిపూడి పంచాయతీలో గడప గడప కార్యక్రమం జరిగింది. వైసిపి సీనియర్ నాయకులు, పీఏసీఎస్ మాజీ చైర్పర్సన్ ఇసనాక రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో దఢ సంకల్పంతో రాష్ట్ర అభివద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతోందని తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని మంత్రి తెలిపారు. నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు సూచనలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ఒకటో వేలం కేంద్రంలో ముల్లమూరివారి పాలెంలో సేంద్రియ పద్ధతుల్లో పొగాకు పండిచడం గురించి శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. సిటిఆర్ఐ శాస్త్రవేత్త కె గంగధర్ పొగాకు రైతులకు సేంద్రియ వ్యవసాయంలో మెళకువలను రైతులకు వివరించారు. సేంద్రియ పొగాకు వల్ల పొగాకులో క్రిమి సంహారక మందుల వాడకం ఉండదు కాబట్టి అంతర్జాతీయ మార్కెట్ లో మంచి గిరాకీ ఉంటుందని తెలిపారు. వేలం నిర్వహణాధికారి చైన్ రామ్ మీనా మాట్లాడుతూ ముళ్లమూరివారి పాలెం గ్రామంలో ముల్లమూరి వేను అనే రైతు 2022-23 పంట కాలానికి సేంద్రియ పద్ధతుల్లో పొగాకు పండిచారని తెలిపారు. ఈ సందర్భం గా ఆ రైతును అభినందించారు. ఐటిసి మేనుజర్ సునీల్ మాట్లాడుతూ క్యూరింగ్ గ్రేడింగ్ సమయాల్లో పొగాకులో అన్ని పదార్థాలు కల వకుండా చూసుకోవాలని సూచించారు.రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు బిలాల్ నగర్‌కు చెందిన షేక్ తహసీన్ రూ.60వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి బుధవారం అందజేశారు. వైద్యం చేయించుకోవడంతో ఆయిన ఖర్చులను ఇప్పించమని ఎంఎల్ఎను కోరగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఇప్పించారు.

అసభ్యకర పోస్టింగ్‌లు పెట్టారనే

సమీర్‌ఖాన్‌పై దాడి

రాజకీయ కారణాలు లేవు.. డిఎస్‌పి వెల్లడి

ప్రజాశక్తి-నెల్లూరు

సమ్మీ కుటుంబ సభ్యులపై ముస్లిం మైనార్టీ నాయకులు సమీర్ ఖాన్ సోషల్ మీడియాలో అసభ్య కరమైన పోస్టింగ్‌లు పెట్టారన్న ఆగ్రహంతోనే సమీర్‌ఖాన్‌పై దాడి జరిగిందని నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగర డిఎస్‌పి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంగళవారం సాయంత్రం బారాషాహిద్ దర్గా ప్రాంగణంలో చోటు చేసుకున్న హత్యాయత్న ఘటనకు సంబం ధించిన కారణాలు ఆయన వెల్లడించారు. డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ దర్గా ప్రాంగణంలో సమీర్ ఖాన్‌పై కత్తితో దాడిచేసి గాయ పరిచిన కేసులో సమ్మీ, మున్వర్లను దర్గామిట్ట ఎస్ఐ విజయ్‌కుమార్ అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారన్నారు. గతంలో సమ్మీపై రౌడీషిటర్ ఉండేదని, అది కొట్టేసినప్పటికీ ఈ ఘటనతో తిరిగి మళ్లీ రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇతర వ్యక్తుల ప్రమేయం లేదన్నారు. కేవలం ఇద్దరి వ్యక్తుల మధ్య నెలకొన్న వ్యక్తిగత విభేదాల వల్ల చోటు చేసుకుందన్నారు. సోషల్ మీడియాను ఆధారంగా చేసుకొని ఎవరూ వ్యక్తిగత దూష ణలకు పాల్పడరాదని డిఎస్‌పి హెచ్చరించారు. సోషల్ మీడియాలో, వాట్సప్ యాప్ లల్లో అభ్యంతర కరమైన పోస్టులు ఎవరూ పెట్టరాదని, వీటిపై పోలీసుల నిఘా ఏర్పాటు చేస్తున్నామని, ఎదైనా పోలీసులకు అనుమానం వచ్చినా, ఫిర్యాదు చేసినా సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో దర్గామిట్ట పోలీసు స్టేషన్ సిఐ సీతారామరావు పాల్గొన్నారు.

'వెంకన్న' వెన్నంటే పార్వతమ్మ..!

ప్రజా ఉద్యమాలకు ప్రోత్సాహం

పార్వతమ్మ పార్థీవదేహానికి సిపిఎం జెండా కప్పి నివాళి అర్పిస్తున్న ఆ పార్టీ జిల్లా నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నేత, సిపిఎం మాజీ శాసనసభ్యులు దివంగత కామ్రేడ్ జక్కా వెంకయ్య సతీమణి జక్కా పార్వతమ్మ (88) మంగళవారం రాత్రి కన్నుమూశారు. వయోభారంతో బాధపడుతూ నగరంలోని ఎసినగర్‌లోని ఆమె కుమార్తె శారదమ్మ నివాసంలో కన్నుమూసిన పార్వతమ్మ ప్రజా ఉద్యమాలలో భర్త జక్కా వెంకయ్య వెన్నంటే నిలిచింది. పార్వతమ్మ భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం బుధవారం ఉదయం బాలాజీనగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయానికి తరలించారు. సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, పలువురు మహిళా నేతలు పార్వతమ్మ భౌతికకాయానికి సిపిఎం జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సాయంత్రం పార్వతమ్మ అంతిమయాత్ర జరిగింది. పార్టీ కార్యాలయం నుంచి సాగిన అంతిమయాత్రలో సిపిఎం శ్రేణులు, జక్కా వెంకన్న, పార్వతమ్మ అభిమానులు పాల్గొన్నారు. బోడిగాడితోటలోని శ్మశాన వాటికలో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ జక్కా పార్వతమ్మ జక్కా వెంకయ్య చేపట్టిన ప్రజా ఉద్యమాలకు దన్నుగా నిలిచారన్నారు. జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలు, భూ సమస్యలపై జక్కా వెంకయ్య పోరాటాలు చేశారని, ఆ సమయంలో వేలాది మంది కార్యకర్తలకు సహకారం అందించి ప్రజా ఉద్యమాలను విజయవంతం చేశారన్నారు. పార్వతమ్మ మృతి చెందడం ప్రజా ఉద్యమాలకు, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పెనుబల్లి మధు మాట్లాడుతూ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో జక్కా పార్వతమ్మ సేవలు మరువలేనివన్నారు. జక్కా వెంకయ్య ఎంత మేరకు సేవలు చేశారో వాటన్నింటిలోనూ పార్వతమ్మ కృషి ఉందన్నారు. జిల్లాలో పార్టీని నిలబట్టేందుకు పార్వతమ్మ గొప్ప త్యాగాలు చేసిందన్నారు. తామందరం రహస్య జీవితం గడుపుతున్న సమయంలో కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేసేందుకు చేతిలో చిల్లిగవ్వ లేదన్నారు. ఆ సమయంలో ఆమె తన బంగారు ఆభరణాలు అమ్మి నగదు తీసుకొచ్చి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిందని గుర్తు చేసుకున్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్రా రాజగోపాల్ మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం జక్కా వెంకన్న ఏవిధంగా పనిచేశారో వాటిన్నింటిల్లో జక్కా పార్వతమ్మ పాత్ర ఉందన్నారు. పార్వతమ్మ అల్లుడు డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్తా మామలిద్దరూ గొప్ప మానవతావాదులని పేర్కొన్నారు. సంతాప సభలో జిల్లాలోని సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు సంతాపం

జక్కా పార్వతమ్మ మరణ వార్త తెలుసుకున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. పార్వతమ్మ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ఓ ప్రకటనలో తెలిపారు.

వివిఎస్ఆర్, 'తమ్మినేని సంతాపం

జక్కా పార్వతమ్మ మరణ వార్త తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీని వాసరావు, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు విచారం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాలలో పార్వతమ్మ సీనియర్ నేత జక్కా వెంకయ్య వెన్నంటే నిలిచారని తెలిపారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

'సోమిరెడ్డి' నివాళి

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్వతమ్మ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రజా ఉద్యమాలకు ప్రోత్సాహం

జక్కా పార్వతమ్మ కోవూరు మండలం, మోడేగుంటకు చెందిన చేడిమాల చిన్నకోటారెడ్డి, క్రిష్ణమ్మ దంపతులకు జన్మించింది. వ్యవసాయ కుటుంబానికి చెందిన పార్వతమ్మకు 13వ ఏట వరుసకు మేనమామ అయిన జక్కా వెంకయ్యతో వివాహమైంది. వారికి నలుగురు సంతానం. కుమారులు జక్కా అశోక్, జక్కా జయరామిరెడ్డి, కుమార్తెలు జక్కా శాంతమ్మ, జక్కా శారద. పార్వతమ్మ 5వ తరగతి వరకూ చదువుకుంది. వివాహం అయిన నాటి నుంచి జక్కా వెంకన్న అడుగుజాడల్లో నడుస్తూ, బిడ్డలను సైతం అదే మార్గంలో పయనింపచేసింది. వివాహం చేసుకొనే సమయానికి పుట్టింటి వారు 14 ఎకరాల భూమిని, వంద సవర్ల బంగారం కానుకగా అందజేశారు. ఆ రోజుల్లోనే 'విశాలాంధ్ర' పత్రిక స్థాపనకు తన వంతు సాయంగా జక్కా వెంకన్న 5 ఎకరాల భూమిని విక్రయించి విరాళంగా అందజేశారు. చదువుకున్నది 5వ తరగతి అయినప్పటికీ దామరమడుగు సొసైటీ ప్రసిడెంట్‌గా పనిచేయడమే కాకుండా తానే సొసైటీకి సంబం ధించిన లెక్కలు రాయడం, ఇంటిని చక్కబెట్టడం, మహిళా మండలి ఏర్పాటు చేయడం వంటి వాటిల్లో కీలక భూమిక పోషించింది. ఇంటి వద్దనే కూరగాయలు పండించడం, 1969లో కూలి పోరాటాలు జరుగుతున్న సమయంలో మహిళలను నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. ధైర్యంగా ఎదురు నిలిచి పోరాటం చేయడం, అనేక సార్లు పోలీసు కేసుల్లో నిందితురాలిగా తోటి మహిళలతో కలిసి కోర్టుకు హాజరైన ఘటనలు ఉన్నాయి. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలోని వైద్యుల వద్ద ప్రాథమిక చికిత్సలు చేసే విధానంలో శిక్షణ పొంది గ్రామీణ ప్రాంతాల్లో ధైర్యంగా పసి పిల్లలకు సైతం సూది మందును వేసి ప్రాణాలను కాపాడిన ఘటనలు ఉన్నాయి. కోడళ్లను సైతం సొంత కూతుర్ల లాగే ఎంతో అభిమానంతో చూసు కొనేది. ఉద్యమాల్లో పాల్గొన్న వారిని ప్రోత్సాహిస్తూ భోజన, వసతి ఏర్పాటు చేస్తుండేది. వివాహం నాటి నుంచి భర్త చేస్తున్న పోరాటాలకు వెన్నుదన్నుగా జక్కా పార్వతమ్మ నిలిచారు.

కామ్రేడ్ జక్కా వెంకయ్య- పార్వతమ్మ దంపతులు(ఫైల్)

జెఎస్ ట్రస్ట్ సంతాపం

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య సతీమణి పార్వతమ్మ మృతికి డాక్టర్ జెఎస్ ట్రస్ట్ నిర్వాహకులు సంతాపం వ్యక్తం చేశారు. జీవిత కాలమంతా వారి అడుగుజాడలలో నడుస్తూ పార్టీకి, పార్టీ కార్యకర్తలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. డాక్టర్ జె.ఎస్. ట్రస్ట్ కోశాధికారి ఎస్.భోగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎస్.అలివేలు, వి పి నరసింహారెడ్డి, పి.శ్రీనివాసులు, జె.విజయశ్రీ, విజయలక్ష్మి, తదితర ట్రస్ట్ సిబ్బంది నివాళులర్పించారు.



పార్వతమ్మ భౌతికకాయనికి నివాళి అర్పిస్తున్న జెఎస్ ట్రస్ట్ నిర్వాహకులు

పాట్నాలో సిపిఐ (ఎంఎల్) జాతీయ మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు : బీహార్ రాజధాని పాట్నా నగరంలో బుధవారం నుంచి ఈ నెల 20వ తేది వరకు సిపిఐ (ఎంఎల్) 11వ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎదర్కొనే దిశగా సిపిఐ ఎంఎల్ ప్రజా ఉద్యమాలను నిర్వహించేందుకు సిద్ధపడినట్లు తెలిపారు. 12 మంది ఎంఎల్ఎలు చట్ట సభల్లో బలమైన ప్రతిపక్షంగా ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్నార న్నారు. రాజకీయ ఎత్తుగడలను, కార్యా చరణను ఈ మహాసభల్లో రూపొందిం చుకుం టున్నట్లు తెలిపారు. ప్రజాస్వా మవాధులు, మేధావులు పాల్గొని ప్రజా పోరాటాలకు మద్దతు తెలియజేయాలని పిలుపు నిచ్చారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి -రాపూరు :రెవెన్యూ పరమైన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆర్‌డిఒ మలోల పేర్కొన్నారు. బుధవారం ఆయన రాపూర్ తహశీల్దార్ వై సుభాషినితో కలిపి సంక్రాంతి పల్లి గ్రామాన్ని సందర్శించారు గతంలో రైల్వే లైన్ నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన బాధితులకు పరిహార చెక్కులను అందజేయడానికి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ పరిహారం తమకు ఏమాత్రం సరిపోదని, చెక్కులను గ్రామస్తులు తిరస్కరించారు. తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికీ కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. తహశీల్దార్ సుభాషిణి,డి టి అశోక్ కుమార్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్ పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జగనన్న గహ నిర్మాణాల్లో వేగం పెంచాలని నోడల్ అధికారి పీ.వి.ఎస్.టి రాంప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం అయన మండలంలోని వరిగొండ పంచాయ తీలోని జగనన్న లే అవుట్‌ను పరిశీలించారు. రాంప్రసాద్ మాట్లాడు తూ జగనన్న కాలనీ లే అవుట్లపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. జగనన్న పెద్ద లే అవుట్లకు అప్రోచ్ రోడ్లు, మౌలిక వసతులు కల్పించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాంప్రసాద్ సూచించారు. జగనన్న సంపూర్ణ గహ పథకం కింద పెండింగ్ రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలన్నారు. ఆయన ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు.

వెంకటాచలంలో..

వెంకటాచలం : జగనన్న లేఔట్ లో ఉగాది లోపల అంచనాలకు అధిగమించి గహాలు పూర్తి చేయాలని గహ నిర్మాణ శాఖ ఇ ఇ నాగరాజు తెలిపారు. వెంకటాచల లోని జగనన్న లేఔట్ను బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రహాలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ తో మాట్లాడి ఇచ్చిన టార్గెట్లో పూర్తి చేయాలని తెలిపారు. డి ఈ వరప్రసాద్, ఏ ఈ వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -పొదలకూరు : విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని పొదలకూరు ఎస్ఐ వెంకటరావు హెచ్చరిం చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం నాశనం అవుతుం దన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్ముతుంటే టోల్ ఫ్రీ నంబర్ 14500 నంబర్ కు సమాచారం ఇవ్వాల న్నారు. ప్రిన్సిపాల్ మురళీధర్, అధ్యాపకులు, సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయాలు ముస్తాబు

ప్రజాశక్తి - గుడ్లూరు : గుడ్లూరులోని నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు తూర్పుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి భక్తులు భారీగా వచ్చే అవకాశాలు ఉన్నందున తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయాన్ని ముస్తాబు చేశారు. ఆలయం ఆవరణంలో ఉన్న వీరభద్ర స్వామి కోవెల చెన్నకేశవులు వినాయకుడు నవగ్రహాలు తదితర గుడ్లకి రంగులు వేసి విద్యుత్ దీపాలు అలంకరణ చేశారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...!

రాపూరు : మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకష్ణ ఆదేశాల మేరకు తెగచర్ల పంచాయితీ గరిమినపెంటలో ఇదేమి ఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. తెగచర్ల పంచాయితీ అధ్యక్షుడు ఈగా సాంబశివారెడ్డి, గరిమె నపెంట టీడీపీ నాయకుడు గంగినేని వెంకటేస్వర్లు నాయుడు , తెగచర్ల బీసీ సెల్ అధ్యక్షుడు గోమసాని కష్ణయ్య, తెగచెర్ల పంచాయితీ క్లస్టర్ ఇంచార్జి వడ్లపల్లి సింహాద్రి, బూత్ కన్వీనర్ వడ్లపల్లి బాబు, వడ్లపల్లి శివయ్య ఉన్నారు.

ఐపిఆర్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఐ.పి.ఆర్.పై వర్చువల్ ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల సివిల్ డిపార్ట్మెంట్ అధ్యాపకులైన కె.జగదీష్ కోఆర్డినేటర్, రిసోర్స్ పర్సన్‌గా పరమేష్ దేవళ్ల, ఎగ్జామినర్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిజైన్, ఇండియన్ పేటెంట్ ఆఫీస్ చెన్నై వారితో సదస్సును నిర్వహించారన్నారు. ఈ సదస్సు వల్ల భారతదేశంలోని ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అవగాహన అందరికీ అవసరమని తెలిపారు. ఏ కార్యక్రమాలు చేసినా పేటెంట్స్ కాని, కాపీరైట్స్, ట్రేడ్ మార్క్స్ ఇస్తున్నట్లు తెలిపారు. ఆ వస్తువులకి కాని సేవలకు గాని ఎంత కాలం ఇతరులు కాపీ కొట్టకుండా ఉండగలరన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఫైనల్ ఇయర్ బీటెక్ విద్యార్థులు 200కు పైగా హాజరయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కలిగిరి : దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోకుండా అసంపూర్తిగా మిగిలిపోయిన ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా జిల్లా పరిషత్ సిఇఓ, జిల్లా పంచాయతీ అధికారి చిరంజీవికి ఎపిఎన్‌జిఒ వింజమూరు తాలూకా (వింజమూరు, కలిగిరి, కొండాపురం) మండలాల యూనిట్ అధ్యక్షులు వెలుగోటీ మధు వినతిపత్రం అందజేశారు. బుధవారం నెల్లూరులోని కార్యాలయంలో సిఇఓ చిరంజీవిని వెలుగోటి మధు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలు, సర్వీస్ సంబంధిత అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిష్కరిస్తామని హామీనిచ్చినట్లు మధు తెలియజేశారు. కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ వింజమూరు తాలూకా సభ్యులు డి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో పేదలగూళ్ళ మండలం, మోచంపాలెం గ్రామ వాసులు డాక్టర్ చింతల.జై హరీష్ – డాక్టర్ చింతల.వేదశ్రీలీ దంపతుల కుమార్తె చిన్నారి చింతల.దక్ష యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బుడంగుంట గిరిజన ప్రాంతంలోని పేదలందరికీ ఎగ్ బిర్యాని ప్యాకెట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటిదాతలు వేరే ఊళ్లో ఉన్నా కూడా సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలను గుర్తించి, బుధవారం వారి కుమార్తె దక్షయాదవ్ పుట్టినరోజు నాడు పేదవారికి ఒక్క పూటైనా ఆకలి తీర్చాలని ఉద్దేశంతో తమ సంస్థ ద్వారా భోజన ప్యాకెట్లు వితరణ చేసినట్లు తెలియజేశారు.

ప్రజాశక్తి-కావలి : బుడంగుంట గిరిజనకాలనీలో బుధవారం 100 మంది గిరిజన కుటుంబాలకు హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు ఫనిబాషా ఆధ్వర్యంలో కావలి పట్టణ వాసి, విశ్రాంత ఉప తహశీల్దారు సిరాజ్ బేగ్ మొగల్ కుమారుడు, సమీర్ బేగ్ మొగల్ –కోడలు ఫర్హానాజ్ సౌజన్యంతో బుడంగుంట గిరిజన ప్రాంతంలోని 100 గిరిజన కుటుంబాలకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లతో పాటు అరటి పండ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత తహశీల్దారు సిరాజ్ మొగల్ మాట్లాడుతూ ఆకలితో అలమటించే నిరుపేదలకు తమవంతుగా అన్నం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు గనిబాషా, గౌరవ సలహదారు సిరాజ్ మొగల్, ప్రధాన్యు షేక్ సుభానీ, సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా పి.వంశీకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రయ విక్రయదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన వెంకట రమేష్ ఓ డాక్యుమెంట్ విషయంలో ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారనే సస్పెండ్ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో భాగంగా అల్లూరు సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉదయగిరి ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టామన్నారు. ముందుగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ నాయకులు మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని 6వ డివిజన్ వెట్లుగుంట రోడ్డు ప్రాంతంలో నివాసముంటున్న మాజీ డివైఎఫ్ఐ నాయకులు, ఓం కృష్ణ రైస్ మిల్లర్ అంకిరెడ్డి.రవి అనారోగ్య కారణంతో బుధవారం మృతి చెందారు. వారి అంత్యక్రియలు గురువారం ఉదయం 9.30 గంటలకు వెట్లగుంట రోడ్డు సిపిఎం ఆఫీసు పక్కన వారి స్వగృహం నుండి బయల్దేరుతారని, వారి మాజీ 6, 7వ డివిజన్ కార్యదర్శి సిపిఎం నాయకులు అంకిరెడ్డి.నాగయ్య తెలిపారు.

మృతదేహంగా గుర్తింపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో చెరువులో మంగళవారం స్థానికులు చూసిన ఓ మహిళ మృతదేహాన్ని బ్రాహ్మణవీధికి చెందిన పద్మావతిగా పోలీసులు బుధవారం గుర్తించారు. పోలీసులు వివరాల మేరకు.. బ్రాహ్మణవీధికి చెందిన మేకల పద్మావతి(52)గా గుర్తించామని ఎస్ఐ శివ శంకర్‌రావు తెలిపారు. నస్ప కారు రైతు ఎం చంద్రమౌళి భార్య అయిన ఎం.పద్మావతి డిప్రెషన్‌కు లోనై దిగులుగా ఉండేదని తెలియజేశారు. ఈ క్రమంలో ముందు రోజులు ఇంటి నుంచి వెళ్లిన ఆమె ఆచూకీ కోసం భర్త బంధువులు ప్రయత్నించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

రెండు ఇసుక టిప్పర్లు పట్టివేత

ప్రజాశక్తి-కోవూరు

ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను బుధవారం కోవూరు సెబ్ అధికారులు పట్టుకున్నారు. 16వ నెంబర్ జాతీయ రహదారిపై వెంకటేశ్వరపురం పెన్నా ఆనకట్ట వద్ద నుండి అక్రమంగా ఇసుక లోడ్‌తో ఇసుక టిప్పర్లు వస్తున్నాయని సమాచారం రావడంతో కోవూరు సెబ్ సిఐ నరహరి, ఎస్ఐ శ్రీనివాస్ తమ బృందంతో కలిసి జాతీయ రహదారి వద్ద తనిఖీ నిర్వహించి, టిప్పర్లను గుర్తించి పట్టుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-కోవూరు : రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలైన ఘటన బుధవారం కోవూరు మండల పరిధిలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై ఇనమడుగు వద్ద గల ఓవర్ బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. వివరాల మేరకు.. చిత్తూరు నుండి కర్ణాటక హాస్‌పేట ప్రాంతానికి సిలికాలోడుతో లారీ బయల్దేరింది. ఈ క్రమంలో ఇనమడుగు పై ఓవర్ బ్రిడ్జి జాతీయ రహదారి సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న కంటైనర్‌ను సిలికా లారీ వెనక వైపు నుండి ఢీ కొట్టడంతో సిలికా లారీ ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో తమిళనాడుకు చెందిన గుణశేఖరన్‌కు కాలుకు తీవ్ర గాయమైంది. స్థానికులు క్షతగాత్రుని 108 సహాయంతో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు విచారిస్తున్నారు.

నిందితురాలు అరెస్ట్

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చినమాచనూరులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చీమల రమణమ్మను సెబ్ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుండి 10మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఎవరైనా మద్యం అక్రమ రవాణా చేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పలుచోట్ల 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

మాట్లాడుతున్న సుబ్బానాయుడు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ 40వ వార్డులో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని జెండాచెట్టు సెంటర్ ఖాదర్‌వలీ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వార్డులోని సమస్యలపై దృష్టి సారించారు. వార్డులోని మహిళలే టిడిపి ఈసారి అధికారంలోకి వస్తుందని చెబుతూ.. ఈ చెత్త పన్ను ఏంటి మా ఖర్మ అంటూ వాపోయారు. అనంతరం సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి పట్టణంలోనే కాక రాష్ట్రమంతా రౌడీ రాజ్యం సాగుతుందని వెంటనే అణచకపోతే ప్రజలు బతికే పరిస్థితుల్లో లేరని తెలిపారు. కావలి ప్రజలను గాలికి వదిలేసి ఎంఎల్ఎ వారి వ్యాపారాలను చక్కబెట్టే ప్రక్రియలో ఉన్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న చేసిందేమీ లేదన్నారు. రోడ్లు అస్తవ్యస్తం చేసి, ఇసుక, గ్రావెల్, దోచుకోవటం సరిపోయిందని, కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి దీపాలు కూడా వేసిన పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్రంలో "సైకో పాలన" పోయి సైకిల్ పాలన రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, యూనిట్ ఇన్‌చార్జ్ షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ సన్నిబోయిన మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, కర్నాటి సుబ్బారావు, గుండ్లపల్లి శివాజీ, అబ్దుల్ రహీం, చిట్టాబత్తిన మాల్యాద్రి, దార్ల శివకుమార్, పూడిపర్తి మురళి, మల్లి రమణయ్య, కావేటి చిన్నకోటయ్య, పోతుగంటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న, యూనిట్ బూత్ ఇన్‌ఛార్జి బాలకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు జల్సాయాదవ్ నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని తిరుమలాపురం పంచాయతీలో మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు సూచనల మేరకు మండల నాయుకులతో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో ఏమి కొనేటట్టు, తినేటట్టు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ప్రజలకు భద్రత లేదని నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయయన్నారు. కార్యక్రమంలో తిరుమలాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ యు బాలయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు బొజ్జ నరసింహులు, మా బాషా, తురక భాస్కర్, ఖాన్సా పులి సందని అబిద్, మంచాల వెంగయ్య, కంచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కావలి : "మానవత –నైతికత" ఉద్యమంలో భాగంగా బుధవారం ముసునూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 7, 8, 9వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో 23 మంది విద్యార్థులు ప్రస్తుత సమాజంలో మానవ విలువలు, నైతికతల ప్రాముఖ్యతపై చేపట్టారు. ఇందులో 'జమా తే ఇస్లామి హింద్' సభ్యులు నూర్జహాన్, బుష్ర, జిల్లా మహిళా బాధ్యులు ఫాతిమా పాల్గొన్నారు.

ఉచిత కరెంటును కొనసాగించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

గత ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన ఉచిత కరెంటును యథాతథంగా కొనసాగించి రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షాన నిలబడాలని ఎపి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 గంటలు కరెంటును పగటిపూట ఇవ్వకపోగా, గడిచిన కాలంలో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగించారని తెలిపారు. ఇప్పుడు అర్ధరాత్రి 4 గంటల నుండి కరెంటు ఇవ్వడం రైతులను మరింతగా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి కరెంటులతో రైతులకు పురుగు పుట్ట కుట్టి నష్టం జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతులకు యథావిధిగా పగటిపూట 9 గంటలు విద్యుత్తు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతు భరోసా కేంద్రాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తురక భాస్కర్, మన్నేటి ఎర్ర మస్తాన్ భాషా, రైతులు వీరారెడ్డి ఖాదర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకు వెంకటయ్య

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తూర్పు రాయలసీమ శాసనమండలి ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను గెలిపించాలని బుధవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, ప్రజాసంఘాల నాయకులు షేక్ సంధాని, వాగాల శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు ఓటర్లను కలుసుకుని పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

పోరాటాల పట్టిన కలిగిన వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి గళం వినిపించి గళం వినిపించి రాజీలేని పోరాటాలు సాగిస్తారని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతున్న ఆయా వర్గాల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి న్యాయమైన కోర్కెల సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తారని చిత్తశుద్ధితో ఈ సందర్భంగా వారు ఓటర్లకు తెలియజేశారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదగడానికి ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి ప్రజ్ఞా వికాసం పరీక్షకు విశేష స్పందన వచ్చిందన్నారు. అందులో భాగంగా ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్షలు నిర్వహించామని ఈ పరీక్ష జిల్లా వ్యాప్తంగా 14 మండల కేంద్రాలలో 3,400 మంది విద్యార్థులు, హాజరైనట్టు వారు తెలిపారు. ఈ పరీక్షలు విద్యార్థులలో పోటీతత్వం పెంచి అత్యున్నత స్థాయికి చేరిస్తాయని ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మధు, కార్యదర్శి కె.వి.కృష్ణ సహాయ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

మొగిలిచర్ల తిరునాళ్లకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-కావలి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి తిరునాళ్లకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం కావలి నుండి 25 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. కావలి నుండి సాయిపేట లక్ష్మీపురం మీదుగా 10 బస్సులు, కొమ్మి కొండాపురం మీదుగా 8 బస్సులు, కలిగిరి మీదుగా 7 బస్సులు నడుపుతామని వివరించారు. అంతేకాక కావలి పెద్దపవని బస్టాండ్, కలిగిరి, కొండాపురం, సాయిపేట, లింగసముద్రం, తాతాహోటల్, మొగిలిచర్ల గ్రామాలలో తాత్కాలిక బస్టేషన్లను ఏర్పాటు చేస్తామని, ఆయా బస్టేషన్లలో విచారణ అధికారులు, వాలంటీర్లు, మెకానికల్ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందిస్తారని డిపో మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. కావున భక్తులు ఈ సదావకాశమును వినియోగించుకుని మొగిలిచర్ల తిరునాళ్లకు సురక్షితంగా, సుఖవంతంగా, శుభప్రదంగా ప్రయాణించి దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు పొందాలని డిపో మేనేజర్ కోరారు.

ఘనంగా ముగిసిన గంధమహోత్సవం

ప్రజాశక్తి మర్రిపాడు : మండలంలోని నందవరంలో శ్రీ హజరత్ సయ్యద్ నజర్–ఏ–ఆలం షాహిద్ స్వామి 232వ గంధహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున గంధాన్ని సయ్యద్ అజీజుల్లా షా, ప్రథమ కుమారులు సయ్యద్ కరీముల్లా గృహం నుండి ఫకీరుల మేళతాల నడుమ గ్రామపుర వీధులలో ఊరేగింపుగా తిరిగి దర్గా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా దర్గా సమాధిపై గలేఫ్ పూల్‌చాదర్ సుగంధ ద్రవ్యాలు స్వామివారికి సమర్పించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గంధ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. గంధమహోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తుకు సహకరించిన మర్రిపాడు పోలీస్ సిబ్బందికి దర్గా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

'జెవివి' చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి-కావలి

జన విజ్ఞాన వేదిక (జెవివి) కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ వారోత్సవ పోటీల వారోత్సవాలలో భాగంగా బుధవారం చిత్రలేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు. 30 పాఠశాలల నుండి 150 మంది జూనియర్–సీనియర్, విభాగాల్లో పాల్గొన్నారు. పోటీలను పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తమసందేశంతో ప్రారంభించారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న పోటీలన్నింటికీ ఇచ్చిన అంశాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం వైపు మళ్లించే లక్ష్యంతో ఇచ్చామన్నారు. పోటీలలో గెలుపొందడం కన్నా పాల్గొనడం ముఖ్యమన్నారు. మూడురోజులుగా జరుగుతున్న పోటీలలో వందకు పైగా విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. రెడ్‌క్రాస్ భవనంలో జరగబోయే సోలో శాస్త్రీయ – జానపద నృత్య పోటీలకు ప్రతి పాఠశాల నుండి జూనియర్లు ముగ్గురు, సీనియర్లుగా ముగ్గురు విద్యార్థులు పాల్గొనాల్సి ఉంటుందని సి.శారద పేర్కొన్నారు. జాయింట్ సెక్రటరీ ఖాదర్‌భాషా, ఎస్.వెంకయ్య, కె.జాన్, వెన్యూ ఇన్‌ఛార్జ్ హరినారపరెడ్డి, కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కె.నారాయణ. పోటీల నిర్వహణలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు

ఎన్నికల కోడ్‌ను పాటించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ సూచనలను సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నేలటూరు శకునాలపల్లి సచివాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ మాట్లాడుతూ ఎటువంటి పోస్టర్లో ఉండకూడదని ఎన్నికల కార్డు ఉల్లంఘించినట్లుగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ సూచనలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించిన సేవలను అడిగి తెలుసుకుని బయోమెట్రిక్ హాజరు శాతం తప్పనిసరి అని రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మండల కోఆర్డినేటర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్

జక్కా పార్వతమ్మ మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-కావలి

దివంగత సిపిఎం నేత, మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య సతీమణి జక్కా పార్వతమ్మ మృతికి కావలి సిపిఎం పట్టణ కమిటీ ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో గొప్ప కమ్యూనిస్టు నేతగా సిపిఎం నిర్మాణానికి తన జీవితమంతా కృషి చేసిన జక్కా వెంకయ్య విప్లవ జీవితానికి చేదోడు, వాదోడుగా సహకరించిన పార్వతమ్మ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని పేర్కొన్నారు. సిపిఎం పట్టణ నాయకులు పసుపులేటి పెంచలయ్య, శ్రీకర్ల వెంకయ్య, అమీర్ బాషా, జి.మధుసూదనరావు, వై.కృష్ణమోహన్, పి.పెంచల నరసింహం, సిఐటియు నాయకులు ఎ.వి.కృష్ణయ్య, తురక శీనయ్య, షానవాజ్, బాబు, కె.నారాయణ, తదితరులు తమ సంతాపం తెలియజేశారు.

పాదయాత్రలో పాల్గొన్న చెంచలబాబుయాదవ్

'యువగళం'లో చెంచలబాబు యాదవ్

ప్రజాశక్తి-ఉదయగిరి

యువగళం పాదయాత్రలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో మాజీ జెడ్‌పి చైర్మన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.చెంచలబాబుయాదవ్ పాదయాత్ర చేశారు. బుధవారం చిత్తూరు జిల్లా సత్తివేడు నియోజకవర్గంలో కె.వి.పురం మండలంలో నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను పార్టీ నాయకుల కార్యకర్తలు సమస్యలను అడిగి తెలుసుకుని ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల కోసం చేపట్టే పాదయాత్రను మరింతగా ముందుకు సాగుతుందని ప్రతీ కార్యకర్త ప్రజల ఆదరణ ఉన్నంతవరకు ఏమి కాబోదని పార్టీ పిలుపు మేరకు చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతమయ్యేలా చూడాలని ఆకాంక్షించారన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థుల క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళి కన్నబాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కరటంపాడు జెడ్‌పి హైస్కూల్లో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన గావించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిటిసి గార్లపాటి వేణుగోపాల్ నాయుడు వారి ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఇఒ షేక్ నజీర్ బాషా, తహశీల్దార్ లక్ష్మీనరసింహ, హై స్కూల్ హెచ్‌ఎం శేషాద్రి వాసు, సర్పంచ్ పూనుకుంట రేవతి, మాజీ సర్పంచులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామస్తులు సహకరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

మార్చిలో జరిగే బ్రహ్మోత్సవాలకు గ్రామస్తులు సహకరించాలని కావాలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండ బిట్రగుంట గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్ది బోయిన వీరరఘు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి, కార్య నిర్వహణ అధికారి, ఎస్ఐ చిన్న బలరామయ్య, పెంచలయ్య, ఎ కె సుందర్‌రాజ్, గండూరి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అవినీతిపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి

గత నాలుగు సంవత్సరాలుగా కావలి మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై, మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న శివారెడ్డిపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు సిద్ధూ డిమాండ్ చేశారు. లేని ఎడల జనసేన పార్టీ తరుపున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని జనసేన నాయకులు సిద్ధూ హెచ్చరిక చేశారు. బుధవారం పట్టణంలోని" జర్నలిస్ట్ క్లబ్"లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి ఉన్న సమయంలో మున్సిపాలిటీలో భారీ అవినీతి చోటుచేసుకుందని, ఈ అవినీతి సొమ్మును ఎవరె–వరకు వాటాలు ఇచ్చారో తెలియజేయాలని విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి, నిందితులను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే గత రెండు సంవత్సరాలుగా కావలి మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న ఆర్‌డిఒ శీనానాయక్ ఇప్పుడు మున్సిపాలిటీలో ప్రక్షాళన చేస్తాననటం హస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీపై ఆర్‌డిఒ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సీనియర్ నాయకులు తోట వెంకటశేషయ్య, విద్యార్థి నాయకుడు విజయ్, బోగోలు ఆలూరి చంటి, కావలి రూరల్ నాయకులు తోట సాయి, మనోజ్, కిషోర్, వాహిద్, లివింగ్ స్టన్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

కొనుగోలు కేంద్రాలపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మహిమ లూరు గ్రామంలో మహిమలూరు, రామస్వామి పల్లి, రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతులకు, గ్రామ సచివాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులుగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. కనీస మద్దతుతో వరి ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు మాట్లాడుతూ కనీస మద్దతు ధర వివరాలు, వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మే ప్రక్రియను పాటించాల్సిన నాణ్యత ప్రమాణాల గుర్తించి రైతులకు వివరించారు. ఆత్మకూరు సివిల్ సప్లయి డిటి శ్యామలాదేవి, మహిమలూరు ఎంపిఇఒ, విఆర్ఒ కృష్ణయ్య, గ్రామ సర్పంచి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవసేనమ్మ

నిరుద్యోగులను మోసం చేసిన సిఎం

ప్రజాశక్తి-కోవూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ లక్షల మంది యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ అని యువత ఇప్పటికైనా గుర్తించాలన్నారు. అనంతరం మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మండలంలో గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు నిధులతో ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి, ఎంపిటిసి యద్దల పూడి నాగరాజు, నాటకరాని వెంకట్, బాల రవి, గుంజి మస్తాన్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి